

సమయం సాయంకాలం అయిదు దాటింది.

శీతాకాలం కావటం వల్ల అప్పుడే సంధ్యచీకట్లు అలుముకుంటున్నాయి.

రైలు మందకొడిగా నడుస్తూంది.

గమ్యం చేరుకోవడానికి ఇంకా అరగంట ప్రయాణం చెయ్యాలి. రైలు సక్రమంగా నడిస్తే ఈ పరికి నేను కమలాపురం చేరుకుని ఉండేవాడిని.

రైలు లేటు అయినందుకు నేను ఆందోళన చెందటం లేదు. కానీ లేటయ్యే కొద్దీ చీకటి రాత్రి దగ్గర అవుతూంది. కొత్త చోటు. ఎప్పుడూ చూడని కమలాపురంలో రాత్రి సమయం లో బస ఏర్పరచుకోవడం కష్టం అవుతుందేమోనని చింతగా ఉంది.

కమలాపురం వెళ్ళటానికి రోజూ మొత్తంలో ఒకే ఒక రైలు ఉంది. ఆ వూరి మీదుగా వెళ్ళే మరే ఇతర రైలూ అక్కడ ఆగదు. పైగా ఆ వూరికి బస్సు సౌకర్యం కూడా లేదు.

స్టేషనుకి చేరుకున్నా లేటయినా ఈ పాసింజరు రైలు తప్ప మరో దారి లేదు.

మానవుడు కావాలనుకున్నది కాకుండా చేయటమే భగవంతుడు తీసుకున్న పోర్ట్‌ఫోలియోలాగా ఉంది. కాకపోతే ఏమిటి?

లెక్చరరు అవుదామని కలలు కన్నవాణ్ణి ఫెర్టిలైజరు కంపెనీలో సేల్సు ప్రమోటర్ కావటమేమిటి? ఇలా వూళ్ళు పట్టుకు తిరగవలసి రావటమేమిటి?

ఎం. ఏ. చదువుతున్న రోజులలో నా శక్తి సామర్థ్యం మీదా, నా తెలివితేటల మీదా నాకు అపారమైన నమ్మకము ఉండేది. ఎం. ఏ. ఫస్టు క్లాసులో పాసయ్యాను. యూనివర్సిటీ నుంచి బయటకు రాగానే ఏదో ఒక కాలేజీలో లెక్చరరు ఉద్యోగం ఇస్తారని వూహించేవాడిని. ఏనాటికైనా రిసెర్చి చేసి డాక్టరేట్ పొందాలని డిపార్టుమెంటల్ హెడ్ కావాలని కలలు కనేవాడిని.

నా అదే దురదృష్టమో కానీ, ఎంత ప్రయత్నించినా లెక్చరరు ఉద్యోగం మాత్రం సంపాదించ లేకపోయాను. కొన్నాళ్ళు పోతే ఇక ఏ ఉద్యోగానికీ పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందని గ్రహించి ఈ ఫెర్టిలైజర్ కంపెనీలో సేల్సు ప్రమోటరుగా చేరాను.

కమలాపురం చుట్టు పక్కల ప్రాంతాలకు పంట కాలువ వసతి కల్పించింది ప్రభుత్వం. దాని ఆధారంగా గత రెండు సంవత్సరాల నుంచి పత్తి, పొగాకు పండించటం మొదలుపెట్టారు.

ఇక్కడి పంటల సాగుబడి విధానాలను అవగాహన చేసుకుని రైతులకు మా కంపెనీ ఎరువుల గురించి తెలియపరిచి వారు మా ఎరువులను విరివిగా వాడేటట్లు చేయటం—తద్వారా మా కంపెనీ వ్యాపారం అభివృద్ధి పరచటం నా ఉద్యోగ నిర్వహణలో కొన్ని ముఖ్యాంశాలు.

ఒక రకంగా చెప్పాలంటే నేను చదివిన చదువుకీ, చేస్తున్న ఉద్యోగానికీ ఎటువంటి పొంతన లేదు. నా మనసులో మాట పైకి చెప్పాలంటే ఈ ఉద్యోగంలో నాకు పిసరంత మాత్రం ఆసక్తి లేదో చెప్పాలి. కానీ బతుకు తెరువుకు మార్గం చూసుకోవాలి కదా. ఇష్టం లేని భార్యను మప్పుసంగా భరిస్తున్నట్టుగా కాదనలేక నిస్సహాయుంగా కాలం గడుపుతున్నాను.

నాకు తెలిసినంతవరకు కమలాపురం ఒక కుగ్రామం. నాగరికత చోటు చేసుకున్న టవును ముఖం చూడాలంటే ఆ గ్రామం నుంచి కనీసం పదిహేను మైళ్ళు ప్రయాణం చెయ్యాలి.

నేను పుట్టింది కూడా పల్లెటూరే! అయినా వూహ తెలిసి నప్పటి నుంచీ నా జీవితం హైదరాబాద్ లాంటి మహానగరంలోనే గడిచింది. నాగరికత నా నరనరాల్లో జీర్ణించుకుపోయింది. అందువల్ల పల్లెటూరి వాతావరణం అన్నా, అక్కడి ప్రజలన్నా నాకో విధమైన చిన్న చూపుంది. అలాంటిది ఇప్పుడు ఆ పల్లెటూరి ప్రజల మధ్యనే జీవితం గడపాలంటే ఎందుకో చెప్పలేని దిగులుగా ఉంది. ఎవరి మీదో కసి, కోపం కానీ ఎవరినీ ఏమీ చేయలేని స్థితి. నా [illegible] లేని అసహాయ స్థితి.

[illegible] పురంలో కాక దగ్గరలో ఉన్న టవునులో పెడదామని నేను ఆలోచించక పోలేదు. కానీ టవునులో ఉండి నువ్వు చేయగలిగిందాని కంటే, కమలాపురంలో ఉంటూ నీ విధి నిర్వహణలో ఎక్కువ న్యాయం చేకూర్చగలవంటూ అధికారులు నా ప్రతిపాదనను అంగీకరించలేదు. ఫలితంగా ఆ వూరిలో నా బస అనివార్యం అయింది.

రైల్వే టైంటేబుల్ చూసుకున్నాను. రాబోయేదే కమలాపురంస్టేషన్. రైలు అక్కడ రెండు నిముషాలు మాత్రమే ఆగుతుంది. నా వద్ద లగేజీ మూడు సూటుకేసు లున్నాయి. ఒక దాంట్లో నా బట్టలు, రెండవ దానిలో ఎరువులకి సంబంధించిన కరపత్రాలు, మాపులూ, ఇంకా కొంత లిటరేచరు. మూడవ సూటుకేసులో ఎరువుల శాంపిల్ పాకెట్లు ఉన్నాయి. మూడు సూటుకేసులూ బరువుగానే ఉన్నాయి.

రైలు ఆగింది.

దిగే వాళ్ళను దిగ నివ్వకుండా ఎక్కేవాళ్ళు బల ప్రయోగం చేస్తున్నారు. రైలు ఎక్కుత [illegible]

పోతుందో అన్న భయంతో హడావుడిగా హైరానా పడి రైలు దిగాను. ప్లాటుఫారం ఎత్తుగా లేదు. అందు వల్ల సూటుకేసులు దింపటంలో ఇబ్బంది అయింది.

దిగిన వాళ్ళు ఎవరి దారిన వాళ్ళు చేతి సంచులతో వెళ్ళిపోయారు.

రైలు ఆగి రెండు నిముషాలు దాటి పోయింది అయినా బయలుదేరలేదు. ఇంకా ఆగుతుందని ముందే తెలిసి ఉంటే దిగేటప్పుడు ఇంత హైరానా పడకపోయే వాడిని.


మరి కొంతసేపటికి రైలు కదిలి వెళ్ళిపోయింది. స్టేషనులో నేనొక్కడినే మిగిలిపోయాను. ఎవరైనా సహాయం చేస్తే కాని ఈ లగేజీతో ఇక్కడినుంచి కదలలేను.

"ఎవరింటికి బాబూ" అంటూ ఒక వ్యక్తి నన్ను పలకరించాడు.

పూర్తిగా చీకటి అలుముకోలేదు. సంధ్య వెలుగు ఇంకా ఉంది.

ఆ మనిషి ముఖం స్పష్టంగా కనపడుతూంది వయసు ఏభై పైన ఉంటుంది. చేతిలో కర్ర ఊతగా, ఒక మురికి పంచె కట్టుకొని ఉన్నాడ


ప్రతి తల్లికీ కావలసింది...




కొత్త!

సై-బాన్* లోషన్

సురక్షితమైన, ఫలప్రదమైన పేనులమందు.
జిడ్డులేదు. ఆహ్లాదకరమైన సువాసన.

సై-బాన్ చాలా ఫలప్రదమైనది.
రాత్రి పూట దీనిని నెమ్మదిగా తలలో రుద్దండి. ఉదయానికల్లా చచ్చిన పేలనూ, ఈళ్ళనూ దువ్వి పారేయండి. తల అంటుకొనండి. పేల బాధనే మరచి పోతారు.

సై-బాన్‌కు జిడ్డు లేదు

సై-బాన్‌లో నూనెలేదు దాని మూలంగా తక్షణం సమస్యను సమూలంగా పెరికివేస్తుంది.
జిడ్డు లేదు గలేబులకు మరకలు పడవు. బాదరబందీ లేదు. సత్వరం వ్యాపిస్తుంది.

సై బాన్‌కు ఆహ్లాదకరమైన సువాసన ఉంది.

ఇతర పేలమందులలాగు సై-బాన్ కంపు కొట్టదు. దీనికి ఆహ్లాదకరమైన లవెండరు సువాసన ఉంది. రాత్రంతా ఈ సువాసన వేస్తూనే ఉంటుంది.

సై-బాన్ సురక్షితం

సై-బాన్ లోషన్ జుట్టుకూ, జుట్టు క్రింద చర్మానికీ సురక్షితం. సై-బాన్ లోషను ఉపయోగించడం మూలంగా జుట్టు రంగులో మార్పు కలగదు, జుట్టు రాలదు కూడా!

సహజమే. ఇది లెడర్‌లె నుంచి వస్తూంది ఐదు సంవత్సరాల, పరిశోధనకూ, పరీక్షలకూ ఇది ఫలితం. ఈ పరీక్షల మూలంగా, ఇది నిస్సంకోచంగా సురక్షితమైనదనీ, ఫలప్రదమైనదనీ రుజువు అయ్యింది.
అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.




Lederle
లెడర్‌లె ఉత్పత్తి
* అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.

సై-బాన్*
రాత్రికిరాత్రే, పేలనూ, ఈళ్ళనూ హతమారుస్తుంది.

CY-621 R Tel/78

శరీరం ఎండు కట్టెలా ఉన్నా గొంతు మాత్రం ఖంగున మోగుతూంది.

ఎవరింటి కని చెప్పాలో అర్థం కాలేదు.

"నేను ఎరువుల కంపెనీ నుంచి వస్తున్నాను" అన్నాను.

"ఎవరింటికి అంటుంటే ఎరువుల కంపెనీకి అంటారేంటి? అసలు మీరెక్కడి కెళ్ళాలి" అని నేర పరిశోధకుడిలా ప్రశ్నించాడు.

"ఈ వూళ్ళో నాకు బంధువులు ఎవరూ లేరు హైదరాబాద్‌లో ఉన్న మా ఎరువుల కంపెనీగురించి మీ రైతులకు తెలియజెప్పే పనిలో ఇక్కడికి వచ్చాను" అన్నాను ఆంతకంటే వివరంగా ఎలా చెప్పాలో తెలియక.

"అలాగా బాబూ. అయితే మునసబు గారింటికి పదండి" అన్నాడు.

"ఈ సూటుకేసులు మోసేందుకు ఎవరైన కుర్రాడు ఉంటే చూసి పెట్టు తాతా" అన్నాను, పల్లెటూరిలో పనులు సాధించాలంటే పరసలు కలుపు పుకు పోతూ ఉండాలని ఎక్కడో చదివిన విషయం గుర్తు తెచ్చుకుని.

"ఎవరో ఎందుకు బాబూ! నేనే మోసుకొస్తా పదండి" అంటూ సూటుకేసులు తన తల మీద పెట్టుకుని ముందు నడవటం ప్రారంభించాడు ఆ వృద్ధుడు.

బరువుగా ఉన్నాయేమో, అడుగులు భారంగా వేస్తున్నాడు. యువకుడినై ఉండి ఒక వృద్ధుడితో బరువులు మోయిస్తున్నందుకు సిగ్గుపడ్డాను.

కానీ నా పరిస్థితి అలాంటిది. బహుశ తాత పరిస్థితి కూడా అలాంటిదే అయి ఉండాలి. ఈ వృద్ధాప్యంలో బరువులు మోయవలసి వస్తూందంటే అతని ఆర్థిక దుస్థితి ఎంతో తీవ్రంగా ఉందని అర్థం అవుతూంది. గ్రామీణ వాతావరణంలో అడుగు పెట్టగానే దారిద్ర్యం మానవుల నెలా పీడిస్తున్నదీ ప్రత్యక్షంగా కనపడ సాగింది.

తాత మీద నాకు క్షణకాలం జాలి కలిగింది. అతనికి నేను చేయగలిగిన సాయం ఒక్కటే. అతనికి ఈ బరువు మోసినందుకు గాను కొంచెం ఎక్కువ ప్రతిఫలం చెల్లించటం.

అయిదు నిముషాల గడిచింతరవాత ఒక ఇంటి అరుగు మీద సూట కేసులు దింపాడు.

"మీరు ఇక్కడే ఉండండి. నేను లోపలికి వెళ్ళి మునసబు గారితో మీ గురించి చెబుతాను" అంటూ అతను లోపలికి వెళ్ళాడు.

ఒక వేళ మునసబుగారు తమ ఇంటిలో నాకు బస ఇవ్వకపోతే రైలు స్టేషనులో పడుకోవలసి వస్తుందని ఆలోచిస్తున్నాను.

ఇంతలో ఎవరో యువకుడు లోపలి నుంచి బయటకు వచ్చి నా వంక చూస్తూ ఉండగా "నేను హైదరాబాద్ నుంచి వస్తున్నాను" అంటూ పరిచయ వాక్యాలు మొదలుపెట్టాను.

"రంగన్న మీ గురించి చెప్పాడు. వివరాలు తరవాత మాటాడుకుందాం. ముందు మీరు లోపలికి రండి" అంటూ నన్ను సాదరంగా ఆహ్వానించాడు ఆ యువకుడు.

ఆ అపరిచిత వ్యక్తి పెద్ద ఇంటి ఆవరణ

చూపుతున్నారంటే ఈ మనుషులలో ఎంతటి ఆప్యాయత ఉండి ఉండాలి?

"అయ్యగారి సామాను లోపల పెట్టు. పాలేరుకు చెప్పి వీరి స్నానానికి, భోజనానికి ఏర్పాట్లు చూడమను" అంటూ మరో మాట మాట్లాడకుండా ఆ యువకుడు వెళ్ళిపోయాడు.

రంగన్న సామాను లోపలికి మోసుకు వెళ్ళాడు. అతని చేతిలో రెండు రూపాయల నోటు ఉంచాను. అంతకంటే ఎక్కువ ఇవ్వటానికి సమయానికి చిల్లర లేకపోయింది.

"రంగన్నా! మునసబుగారితో పరిచయం చేయించలేద.. వారు లేరా" అన్నాను.

"అదేంటి బాబూ! ఇప్పుడు మీతో మాట్లాడింది మునసబు గారే గదా" అన్నాడు రంగన్న.

నేను ఆశ్చర్యపోయాను. మునసబు అంటే ఏభై అరవై ఏళ్ళు ఉన్న పెద్ద మనిషి అయి ఉంటాడనుకున్నాను గానీ, ఒక యువకుడు కూడా గ్రామ మునసబు పదవిలో ఉంటాడని వూహించ లేకపోయాను.

అంత పెద్ద పెంకుటింటిలో నాకో గది చూపించారు. అందులో ఒక పెద్ద నవారు మంచం ఉంది స్నానానికి, భోజనానికి ఏర్పాట్లు జరిగాయి. ప్రయాణ బడలికతో నిద్ర ముంచుకు వస్తూంది. నిద్రపోయే ముందు మునసబు గారితో ఒకసారి మాటాడాలని ఎదురు చూడటం మొదలుపెట్టాను. గంట దాటినా అయన తిరిగి రాలేదు.

"మునసబు గారు ఎప్పుడు వస్తారు" అన్నాని నాకు సపర్యలు చేస్తున్న పాలేరుతో.

"ఈ రాత్రికి రారు బాబూ" అన్నాడు.

"అదేం?"

"మునసబు గారు పేటకి వెళ్ళారు. రేపు ఉదయం గానీ మీకు కనపడరు" అన్నాడు.

నాకు మెలకువ వచ్చేసరికి తెల్లవారింది.

సూర్యోదయం ఇంకా కాలేదు. బాగా చలిగా ఉంది.

వూరు చూద్దామనుకుని గది లోంచి బయట పడ్డాను.

తెల్లటి పొగమంచు దట్టంగా అలుముకొని ఉంది. మధ్య మధ్యన వీస్తున్న చలిగాలికి వణుకు పుడుతూంది.

వూరు తెలియకపోయినా అలా పోయిన బడి నడవటం మొదలుపెట్టాను. ప్రజలు తమ పనులు చేసుకుంటున్నారు.

కొంచెం సేపటికి నేను రైలు స్టేషను చేరుకున్నాను. అది నిర్మానుష్యంగా ఉంది. రైలు పట్టాలను రోడ్డు క్రాస్ చేసిన చోట పెద్ద రైలు గేటు. దానికి తాళం వేసి ఉంది. రైలు పట్టాలు దాటి మరి కొంత దూరం నడిచేసరికి ఒక పంట కాలువ ప్రవహిస్తూ కనపడింది. ఉదయపు ప్రశాంత వాతావరణంలో చల్లని గాలి మొహానికి కొడుతుంటే ప్రాణానికి హాయిగా ఉంది. ఇలాంటి హాయి హైదరాబాద్‌లో నేనెప్పుడూ అనుభవించలేదు. పల్లెటూరిపై నాకు గల ఏహ్య భావం తొలగిపోసాగింది.

చుట్టూ పొలాలు. పొలాలు మధ్య పెద్ద పంట

ఋణం లభించును

రు. 20,000 లేదా ... పైగా ... వ్యాపారాభివృద్ధికి ... బిల్డింగ్ భూమి, ... మెటీరియల్స్ ... వగైరా ... కొరకు ... లేదా ...

BOMBAY FINANCE
40 Tribhuvan Road,
Tejpal Bldg BOMBAY-4
Tel. No: 354698

తెల్లమచ్చలు


BHARAT AYURVEDASHRAM.
P.O. Katri Sarai (Gaya)

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్

వాయిదాలమీద ట్రాన్సిస్టర్లు



... రు. 10/- ... వెల రు. 250/-లు, రెండు సంవత్సరముల గ్యారంటీతో ప్రతి సెట్టు ... మీ ఇంటికి పంపబడగలదు. ...
EACHO RADIO &
TRANSISTOR CO. (AP)
Post Box No. 9447, Delhi-110051.




కాలువ. కాలువ దాటటానికి బల్లకట్టు. పొగ మంచులో పరిసరాలు బాగా కనబడకపోయినా, పరోక్షంగా ఉన్నాయి.

మరో నాలుగు అడుగులు వేసేవరికి, ఒక వ్యక్తి కాలువ ఒడ్డున కూర్చుని చేపలు పడుతూ కనపడ్డాడు.

దగ్గిరకు వెళ్ళి చూస్తే అతను రంగన్న. చేతులు కొంకర్లు పోతున్న చలిలో ఈ వృద్ధుడు శరీరం తగిన అచ్ఛాదన అయినా లేకుండా చేపలు పట్టడం ఆశ్చర్యం కలిగించినా, అది అతని అవసరం అనిపించి అతనిపై జాలి కలిగింది.

ఈ ఊరిలో నాకు పరిచయమున్న వ్యక్తి రంగన్న ఒక్కడే. అతన్ని ఆ స్థితిలో చూసేసరికి ఎందుకో మహాత్మాగాంధి గుర్తుకువచ్చారు. గాంధిగారు పేద ప్రజలకు తగినంత తిండీ, బట్టా లభించే వరకూ తాను పూర్తిగా బట్టలు తొడగనని, సుష్టిగా భోజనం చేయనని ప్రతిజ్ఞ చేశారుట. ఆయన ఈనాటివరకూ బ్రతికి ఉంటే ఇప్పటికీ అలాగే తిండీ, బట్టా లేకుండనే ఉండాల్సి వచ్చేది. ప్రజల బాగుకోసం ప్రభుత్వం ఎన్ని ప్రణాళికలు వేసినా, గ్రామీణ ప్రజల దారిద్ర్యావస్థ కొంచెం కూడా మెరుగుపడలేదనిపిస్తోంది.

"రంగన్నా! ఇంత పొద్దున్నే చేపలు పడుతున్నావు చలి వెయ్యటం లేదూ?" అన్నాను ఆప్యాయంగా రంగన్న పక్కన మరో బండ రాతిమీద కూర్చుంటూ.

"చలి అనుకుంటే బ్రతకటం ఎలా బాబూ?"

"పోనీ కాస్త ఎండ ఎక్కిన తరవాత చేపలు పట్టుకోరాదూ?"

"ఎండెక్కే దాకా ఉంటే చేపలు అగుతయ్యా బాబూ. పొద్దున్నే అయితే తొందరగా గాలానికి తగులుకుంటాయి."

"చాలా చేపలు పట్టినట్టున్నావు. ఈ పూటకి ఇవి చాలవా?" అన్నాను రంగన్న పక్కన ఉన్న తాటాకు బుట్టలోకి చూస్తూ.

"చాలవు బాబూ! ఇంకా ఇన్నైనా పట్టాలి. అప్పుడు గానీ రెండిళ్ళకు సరిపోవు"

"రెండిళ్ళు అంటే?"

"రోజూ చేపలు పట్టి, రెండిళ్ళకు అమ్ముతుంటాను. రెండు రూపాయలు వస్తాయి."

"నీ కోసం చేపలు ఉంచుకోవా?"

"చేపలు వండుకోవటం అంటే మాటలా? బోలెడంత మసాలా కావాలి. నే నెక్కడ కొనగలను. ఏ అమ్మ అయినా ఓ ముక్క పెడితే సంబాపు తింటాను."

"అయితే రంగన్నా! నువ్వు ఈ వయసులో కూడా ఇంత కష్టపడుతున్నావు కదా. నీకు కొడుకులు లేరా? హాయిగా వాళ్ళ దగ్గర విశ్రాంతి తీసుకోక ఈ వృద్ధాప్యంలో ఈ అవస్థలు ఎందుకు" అన్నాను రంగన్న మీద జాలితో.

"లేకేం బాబూ! అంతా ఉన్నారు."

"మరి"

"ఎంతమంది ఉన్నా ఎవరి బ్రతుకు ఎలా జరగాలో ఆ భగవంతుడేగా రాసిపెట్టేది" అన్నాడు రంగన్న తన బ్రతుకు తన చేతిలో లేదన్నట్టుగా.

బహుశః అతన్ని కొడుకులు సరిగా చూడరు కాబోలు. కన్న తండ్రిని వృద్ధాప్యంలో ఆదుకోవలసి పోయి, ఇలా గాలికి వదిలి వెయ్యటం మహాదారుణం అనిపించింది. నే నెన్నడూ చూడని ఆ రంగన్న కొడుకుల మీద నాకు ఆగ్రహం కలిగింది. సమయం చూసి వారిని మందలించాలనుకున్నాను.

రంగన్నని ఇంకా వివరాలు అడిగి అతని మనసు కష్టపెట్టటం ఇష్టం లేక అక్కడి నుంచి లేచి పోయాను.

నేను కాలవ నుంచి తిరిగి వచ్చే సరికి, స్నానానికి నీళ్ళు సిద్ధమని పాలేరు చెప్పాడు. ఆ తరవాత టిఫిను అందింది. నే నెవరో తెలుసుకోకుండానే నాకు సకల మర్యాదలూ జరుపుతున్నారు. ఈ పనుల అజమాయిషీ చూసేవారు ఎవరై ఉంటారో తెలియటం లేదు. నేను మవునంగా నా అవసరాలు తీర్చుకుంటున్నాను.

మధ్యాహ్నం దాటినా మునసబుగారితో మాట్లాడటం వీలు పడలేదు. ఆయన నిద్రలేచి వరండాలోకి వచ్చే సమయం తెలుసుకుని నేను కుర్చీలో సిద్ధంగా ఉన్నాను.

"కాఫీ తాగారా" అంటూ ముందు మునసబుగారే పలకరించారు.

"మీ దయవల్ల సౌకర్యాలకు లోటు లేదు. కాకపోతే నేను వచ్చిన పని గురించి ఇంతవరకూ మీతో మాట్లాడే అవకాశం లభించలేదు" అన్నాను.

ఆయన చెప్పమన్నట్టుగా నా వంక చూశారు.

"నా పేరు సారథి. హైదరాబాద్‌లో ఉన్న మా జయశ్రీ ఎరువుల కంపెనీలో సేల్సు ప్రమోటరుగా పని చేస్తున్నాను

"మీ ఊరు చుట్టు పక్కల ప్రాంతంలో పొగాకు, పత్తి పండిస్తున్నారు కదా! ఆ పంటల అధిక దిగుబడులకూ మా కంపెనీ ఎరువులు ఎంతో దోహదమిస్తాయి. ఆ విషయం మీ ప్రాంతపు రైతులకు తెలియజెప్పి వారికి పంటదిగుబడితో లాభం చేకూర్చటం మా ఎరువులు అధికంగా అమ్ముడుపోయేలాచేయటం నా పని."

"బాగుంది."

"మీ ఊరి రైతులను మీరు ఒకసారి ఒక చోటికి పిలిపించితే,నేను వారికి అన్ని వివరాలూ చెప్పగలను. అంతే కాక ఈ చుట్టుపక్కల పొలాలు పరిశీలించేందుకు నాకు తోడుగా ఒక మనిషిని పంపించాలి" అన్నాను.

నేను చెప్పిన విషయాలు ఆయన విన్నాడో లేదో కానీ రెండు నిముషాల వరకు మాటాడలేదు.

"సరే! ఇప్పుడు రైతులంతా రాత్రింబవళ్ళు పొలాలలో ఉంటున్నారు. రెండు రోజుల తరవాత చాటింపు వేయించి అందరినీ పంచాయతీ పాకవద్దకి పిలిపిస్తాను" అన్నారు మునసబుగారు.

"రెండు రోజుల వరకు నేను నిరర్థకంగా ఉండాలి కదా. ఇంతకంటే త్వరగా ఏర్పాటు చేయలేరా" అన్నాను నేను.

"ఇంతకంటే త్వరగా అంటే వీలుపడదు. మనం చాటింపు వేయించినా రైతులు పొలం పనులు మానుకుని మీ ఎరువుల గురించి తెలుసుకునేందుకు రారు. వారికి వీలు అయ్యేవరకూ మీరు ఆగాలి. అంతవరకూ ఊళ్ళో ప్రజలను పరిచయం చేసుకుంటూ ఉండండి" అని ఆయన మళ్ళీ లోపలికి వెళ్ళిపోయారు.

మునసబుగారి సహకారం లేకుండా స్వయంగా నేనేమీ చేయలేను. అందువల్ల ఆయన చెప్పింది విని ఊరుకున్నాను.

ఊరి ప్రజలను పరిచయం చేసుకోవాలని నేను ప్రయత్నం చేయక పోలేదు.

మగవాళ్ళు అంతా పొలాలలో ఉండేవారు. పిల్లలు, కొందరు సోమరి యువకులు చెట్ల కింద ఆడుకుంటూ కనపడేవారు. ఏం మాట్లాడాలో తెలియక ఊరుకున్నాను.

రాత్రి ఏడు గంటలకే నాకు భోజనం వడ్డించారు. ఊరి ప్రజలు పెందలాడే అన్నం తిని ఎనిమిది అయినా కాకుండా నిద్రపోతారు. పగలు శ్రమించి ఉంటారేమో చీకటి పడగానే అంతా నిద్రలోకి జారుకుంటారు.

ఇవాళ భోజనంలో చేపల కూర వడ్డించారు. చాలా రుచిగా ఉంది. హైదరాబాద్‌లో హోటళ్ళలోనూ, బార్‌లోనూ చేపల కూర తిన్నాను. కానీ ఇంత రుచిగా ఉండేది కాదు. చేపల కూర చూసిన తరవాత ఇవి ఉదయం రంగన్న పట్టిన చేపలు అయి ఉండవచ్చు అనుకున్నాను.

హైదరాబాద్‌లో రాత్రి పది దాటితే గానీ నిద్ర కుపక్రమించే అలవాటు లేదు. అందువల్ల ఇప్పుడు ఎంత ప్రయత్నించినా కళ్ళు మూత పడటం లేదు.

కాస్త వాకింగ్ చేద్దామని బయలుదేరాను. కానీ ఎక్కడికి వెళ్ళాలో తెలియలేదు. తిన్నగా రైలుస్టేషను చేరుకున్నాను. ఆ సమయంలో రైళ్ళు లేని కారణంగా స్టేషను మాస్టరు తాళం వేసుకుని వెళ్ళి పోయాడు. సిగ్నలింగ్ లేని ఆ స్టేషనులో నిమిత్తం లేకుండా అప్పుడప్పుడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పెద్ద శబ్దంతో దూసుకుపోతునాయి.

స్టేషను ఆఫీసు మెట్ల మీద ఒక ఆకారం ముడుచుకు పడుకుని ఉంది. దగ్గిర కెళ్ళి లాంతరు వెలుగులో ఆ వ్యక్తిని రంగన్నగా గుర్తించాను అతను చలికి వణుకుతున్నాడు. తన ఇంటిలో పడుకోక ఈ చలిలో ఇక్కడ ఎందుకున్నాడో అర్థం కాలేదు.

"రంగన్నా, రంగన్నా" అంటూ పిలిచాను.

అతను ఉలిక్కి పడుతూ లేచి కూర్చున్నాడు.

"ఇంత చలిలో ఇక్కడ పడుకోకపోతే ఇంటికి వెళ్ళరాదూ. ఇప్పుడు వచ్చే రైళ్ళు కూడా లేవుకదా" అన్నాను.

"ఒంటరిగాణ్ణి—ఎక్కడ పడుకుంటే మాత్రం తెల్లారదు బాబూ. అయినా నాకు చలేమిటి" అన్నాడు నీరసంగా.

"భోజనం చేశావా తాతా! మాటలు నీరసంగా వస్తున్నాయి" అన్నాను.

"ఈ పూట ఎవరూ అన్నం వెయ్యలేదు బాబూ! పొద్దుట తిన్న అన్నం ఇంకా అరిగినట్టు కూడా లేదు. అందుకని మంచినీళ్ళు తాగి పడుకున్నాను. అన్నట్టు మీ భోజనం అయిందా

ఏజంట్లు కావలెను

షర్టింగులు, సూటింగులు, శాలువలు చీరెలు మరియు దుప్పట్లకు 20 శాతం కమిషనుమీద ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయుండి:


**PREET TEXTILES,**
**Ludhiana - 8.**

గొప్ప అదృష్టము పట్టును

ఒక ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు బుజువు చేసిన పద్ధతి వలన గ్రహశాంతి కలిగి గొప్ప అదృష్టము పట్టి ధైర్యము, బలము కలుగును. గొప్పవారైన వారందరు ఇలాటి పద్ధతుల నవలంబించినవారే. మీ అదృష్టము తప్పిపోకుండా వినియోగించుకొనండి. ఒక్కరూపాయను మనియార్డరుద్వారా పంపి వివరములు పొందండి.

డాక్టరు కె. రాజశేఖర్
కలూరు, (P.O)
ప్రొద్దుటూరు తాలూక (కడప జిల్లా)

మీకు బేబీ/బాబుకావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీ మణులు అనేకులు మా సలహాలచే సంతాన వంతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**
**రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,**
**తెనాలి - 2.**

ఉచితం. ఉచితం !!

తెల్ల మచ్చలు


మా చికిత్స ప్రారంభించగానే మచ్చలు రంగులో మారుతూ వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)



మా సెల్సు బ్రాంచిలు
తిరుపతి.2.అనంతపూర్.3.నెల్లూరు.4.విజయవాడ-1.5.విజయవాడ-2.6.మచిలీపట్నం.7.ఒంగోలు.8.బెంగుళూరు-3.9.మద్రాసు.10.బెంగుళూరు-4.11.నెల్లూరు.12.షిమోగా.

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది
చర్మ వైద్యులు మరియు సౌందర్య సలహాదారులచే
ఆమోదించబడింది
అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పై పై మెరుపు కలిగిస్తాయి శుభ్రపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్ మొటిమలకి, ముడుతలు, మచ్చలను సాఫీచేసి జారిపోయిన చర్మాన్ని కివ్వటూపం కలిపిస్తుంది.



ఫ్లోరోజోన్
కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది
National-289-Tel

బాబూ'' అన్నాడు రంగన్న.

'ఇంతటి గ్రామంలో ఒక వ్యక్తి అన్నం లేక ఇలా పడి ఉంటే ఎవరూ పట్టించుకున్న వారు లేరే? చాలా ఆశ్చర్యంగా ఉంది' అనుకున్నాను.

''తాతా! నువ్వు ఇలా ఆర్దాకలితో ఇక్కడ బాధ పడటం ఎందుకు? నువ్వు నాతో పాటు హైదరాబాద్ వచ్చేయి. మా కంపెనీలో నీకు ఏదో పని ఇప్పించకలే పోలేను. మరో పది రోజులలో తిరిగి హైదరాబాద్ వెళ్తాను. నాతో వస్తావా'' అన్నాను.

మాది ప్రైవేటు కంపెనీ కావటం వల్ల వయస్సు పరిమితి లేదు. ఎలాంటి వారికైనా ఏదో పని దొరుకుతుంది. పని ఇప్పించగల పరపతి నాకుంది.

''ఒక పూట అన్నం దొరకనంత మాత్రాన వూరు వదలి వెళ్ళటమా? ఈ పూట పెట్టక పోయినా రేపు ఎవరో ఒకరు పిలిచి ఇంత అన్నం పెట్టకపోరు. నేను ఈ వూరులోనే పుట్టాను. ఈ వూరులోనే ఈ మట్టిలోనే కలిసి పోతాను. అంతేకానీ ఈ వయసులో కన్న తల్లిలాంటి వూరు వదలి ఎక్కడికి పోయినా, నా ప్రాణం ఇక్కడే కొట్టుకుంటుంది'' అన్నాడు రంగన్న.

రంగన్న మాటలకు నేను సిగ్గుపడ్డాను. జీవితంలో అతన్నుంచి నేర్చుకోవలసింది చాలా ఉందనిపించింది. తాత్కాలిక బాధలు ఎన్ని ఎదురైనా జీవితంలో ధైర్యాన్ని కోల్పోకూడదని తాత చెబుతున్నాడు. తాతకి తన వూరిపై గల అభిమానానికి క్షణకాలం ముగ్ధుడనయ్యాను. రంగన్న మనసు అర్థం చేసుకోక, అతన్ని ఉద్ధరించాలని, ఏదో మాట్లాడి, అతనిముందు నేనొక చిన్న పిల్లాడిగా నిరూపించబడ్డాను.

ఒక మనిషి మాటల నుంచి నేనొక ప్రబోధం నేర్చుకోవటం ఇదే మొదటిసారి. తాత మీద గల గౌరవం ఇనుమడించింది. అయితే అతన్ని దారిద్ర్యావస్థ నుంచి విముక్తుడిని చెయ్యటం నేను సాధించవలసిన మరో పనిగా పెట్టుకున్నాను.

తాత శరీరంపై నా స్వెట్టరు కప్పి తిరిగి ముఖం పట్టాను. స్వెటరు లేకపోయినా ఇప్పుడు నాకు చలి వెయ్యటం లేదు. అసహాయుడైన ఒక వృద్ధునికి చేతనైన సహాయం చేయగలిగినందుకు తృప్తితో నా మనసు నిండిపోయింది. ఆ తృప్తితో చలి తెలియటం లేదు.

మరునాడు ఉదయం ఒక వీధి వెంట వెళుతుంటే అరుగు మీద కూర్చుని ఒక వ్యక్తి పేపరు చదువుకుంటూ కనపడాడు. పేపరు వెనకాల అతని ముఖం ఉంది. వయసు తెలియటం లేదు. నేను అలాగే నిలబడి పోయాను. అతను గమనించే స్థితిలో లేడు.

''గుడ్ మార్నింగ్ టు యూ'' అంటూ ముందుగా నేనే విష్ చేశాను.

''వెరీ గుడ్ మార్నింగ్. ప్లీజ్ కం'' అంటూ ఆ వ్యక్తి పేపరు పక్కనపెట్టి అరుగు మీద నాకు చోటు చూపించాడు.

నేను చనువుగా ఆతనితో కరచాలనం చేసి ఆయన పక్కన కూర్చున్నాను.

''నాపేరు సారధి. హైదరాబాద్‌లో ఉండే జయశ్రీ ఫెర్టిలైజర్ కంపెనీలో సేల్సు ప్రమోటరును—ప్రస్తుతం ఈ వూరి కాంప్‌లో ఉన్నాను'' అన్నాను నా గురించి పరిచయం చేసుకుంటూ.

''మై నేమ్ ఈజ్ కమలాకరరావ్—మేనేజర్, స్టేట్ బాంకు ఆవ్ ఇండియా.''

క్షణకాలం నేను ఆశ్చర్యపోయాను. ఈ కుగ్రామంలో బాంకు ఉందా? నేను నమ్మలేక పోయాను. అదే మాట ఆయనతో అన్నాను.

''మీరు నమ్మక పోవటంలో ఆశ్చర్యం లేదు. కానీ ఈ వూళ్ళో బాంకుంది. ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి పథకాలు పెట్టిం తరవాత మారుమూల గ్రామాలలో కూడా బాంకులు వోపెన్ చేస్తున్నారు. అలాంటిదే ఇక్కడి బాంకు కూడాను.''

''అయితే బాంకు ఎక్కడ ఉంది?''

''పై వీధిలో వేప చెట్టు పక్కన డాబాలో ఉంది. మీరు ఇంకా చూసి ఉండరు.''

''వూరు ఇంకా అంత బాగా తెలియదు. నేను వచ్చింది. కూడా రెండు రోజుల కిందటే. అయితే మీరు ఇక్కడ ఎంతకాలం నుంచి ఉంటున్నారు.

''నేను వచ్చి సంవత్సరం అయింది. పిల్లలు చదువుకుంటున్నారు. వాళ్ళు అంతా విజయవాడలో ఉంటున్నారు. నేను ఒక్కడూ ఇక్కడ వండుకు తింటున్నాను.''

''ఇక్కడికి రోజూ పేపరు వస్తుందా?''

''రోజూ రాదు. టవునుకు వెళ్ళే వారిచేత నేను తెప్పిస్తూ ఉంటాను. ఇది నాలుగు రోజుల క్రిందటి పేపరు. పేపరు చదివే అలవాటుకారణంగా ఉదయం లేచి రోజూదీన్నే చదువుతుంటాను. మళ్ళీ ఎవరైనా కొత్త పేపరు తెచ్చే వరకూ ఇదే లేటెస్టుగా భావించాలి.''

''పోనీ పోస్టుద్వారా తెప్పించుకో వచ్చుగదా!''

''అదీ అయింది. ఈ వూర్లో ఒక బ్రాంచి పోస్టాఫీసుఉంది. టవును నుంచి మెయిలువస్తుంది. ఒక్కోసారి వారం రోజులు పోయినా పేపరు వచ్చేది కాదు. వస్తే నాలుగు రోజుల పేపర్లు ఒకే సారి వస్తాయి. దానికంటే ఇదే నయం.''

''పోనీలెండి ఏదో ఒకటి. ఈవూర్లో మాట్లాడే వాళ్ళు లేక బోరుకొట్టి చస్తున్నాను. మీరు దొరికారు. చాలా సంతోషం'' అన్నాను, నిజంగా సంతోషపడుతూ.

ఆ తరవాత ఆయన, నేను అనేక విషయాలు అనర్గళంగా చర్చించుకున్నాము. పరిచయం అయిన గంటకే సన్నిహితులుగా మారాం.

నేను కమలాపురం వచ్చి వారం రోజు లయింది.

ఈ మధ్య కాలంలో నేను వచ్చిన పనికూడా అయిందనే చెప్పాలి.

తెచ్చిన ఎరువుల శాంపిల్సు అందరికీ పంచి పెట్టేశాను. ఈ చుట్టుప్రక్కల ప్రాంతంలో ఎన్ని హెక్టార్ల విస్తీర్ణం పత్తి పండిస్తున్నదీ, ఎంత విస్తీర్ణంలో పొగాకు పండిస్తున్నదీ,ఇక్కడి రైతులు వాడుతున్న ఎరువుల విధానాలు, మాకంపెనీ ఎరువుల గురించి రైతులకు చెప్పిం తర్వాత వారి నుంచి వచ్చిన రెస్పాన్సు ఇంకాకావల్సినమిగతా డాటాతోపెద్ద రిపోర్టు తయారు చేశాను. ఆరిపోర్టు మీద వూరి మునసబు

గారి వంతుకం, ఇంకా కొంతమంది కైతుల పొక్కి వంతకాలు తీసుకున్నాను. దాన్ని మా కంపెనీలో సబ్‌మిట్ చేయాలి.

మరునాడు ఉదయం నా తిరుగు ప్రయాణం ఉందనగానే వీడ్కోలు సమావేశంలాకమలాకరరావును బాంకులో కలుసుకున్నాను.

అతనితో ఏవో మాట్లాడుతూ ఉండగా రంగన్న వచ్చాడు.

కమలాకరరావు రంగన్నని సాదరంగా ఆహ్వానించి కుర్చీ చూపించాడు.

రంగన్న కుర్చీలో కూర్చున్న తర్వాత, కమలాకర రావు డ్రాయరులోంచి తీసి డబ్బు లెక్కబెట్టి మూడు వందలరూపాయలు రంగన్నకి అందించాడు.

డబ్బుముట్టినట్లుగా రంగన్న చేత రిజిస్టరులో వేలిముద్రలు వేయించుకున్నాడు.

స్వయం ఉపాధి పథకం క్రింద రంగన్నకి 'లోను' ఏదైనా గ్రాంటుచేశారేమో ననుకున్నాను.

''రంగన్నగారూ! మూడు వందలు కంటే ఎక్కువ పెట్టవలసిన అవసరం లేదని పై నుంచి మాకు కాగితం వచ్చింది. ఈవిషయంలో మీ నిర్ణయం ఆలోచించి చెప్పండి'' అన్నారు కమలాకరరావుగారు.

''అలాగే! ఆలోచించి చెబుతాను'' అంటూ రంగన్న వెళ్ళిపోయాడు.

రంగన్న నన్ను గమనించనందుకు ఆశ్చర్య పోయాను. అంతేకాక కమలాకరరావుగారి మాటలు విన్న తరవాత రంగన్న గురించి నేను వూహించిన దాని కంటే మరొకటి ఏదో ఉందనిపించింది. అందుకే నేను అతన్ని పలుకరించలేదు.

''రంగన్నతో మీ బాంకుకు ఏమిటి లావా దేవీలు?'' అన్నాను ఆసక్తిగా.

''మా బాంకున్న ఈ డాబా ఇల్లు రంగన్నదే ఆయనకి నెలనెలా మూడు వందల రూపాయలు! అద్దె చెల్లిస్తోంది మా బాంకు. అయితే మూడు వందలు చాలవు. ఇంకో యాభై రూపాయలు అద్దె పెంచమంటున్నాడు రంగన్న. ఆ విషయం మా హెడ్డాఫీసుకు రాస్తే వాళ్ళు పంపిన జవాబు రంగన్నకి చెప్పాను'' అన్నాడు ఆయన.

నేను కొయ్యబారి పోయాను.

ఇంతపెద్ద డాబా ఇల్లు రంగన్న కుండి కూడా అలా దరిద్రుడిలా స్టేషనులో మూటలుమోస్తూ మెట్లమీద పడుకోవలసిన అవుసరం ఏమిటా అని పించింది. అతన్ని చూసిం తర్వాత ఈ ఇల్లు రంగన్నదై ఉంటుందని ఎవరూ నమ్మరనిపించింది. అదే మాట కమలాకరరావుతో అన్నాను.

''నీకు తెలియదు సారదీ! రంగన్న అవతారం చూసి అతన్ని గర్భదరిద్రుడిగా భావించుకుంటు న్నావు గానీ, అతను నిజంగా లక్షాధికారి. ఈ ఇల్లే కాదు. నేను అద్దెకుంటున్న చిన్న ఇల్లు కూడా రంగన్నదే. దాని మీద రంగన్నకి మరో ఏభై రూపాయలు వస్తాయి. రంగన్నకి దాదాపు పది ఎకరాల పొలం ఉంది. దాన్ని కవులుకు ఇచ్చాడు. అతనికి బోలెడంత ఆదాయం ఉంది. అతను కనీసం లక్షాధికారి'' అన్నారు కమలాకరరావు.

''అయితే లక్షాధికారి అయి ఉండీ అలా తిండికి కూడా లేకుండా జీవచ్ఛవంలా స్టేషను మెట్ల మీద పడుకోవటం ఎందుకు'' నేను ఇంకా ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు.

''తిండికూడా తినకుండా అతను డబ్బు కూడ బెడుతూ ఉంటాడు. పిల్లలు తనతో ఉంటే ఖర్చు అని చెప్పి వాళ్ళని దూరంగా ఉంచాడు. తను వేరుగా ఉంటూ పైసా పైసా కూడబెడుతూ ఉంటాడు. పైగా పగలంతాఆ పనీ ఈ పనీ చేసి ఇంకా అంతోయిం పదీ సంపాదిస్తూనే ఉంటాడు. ఆ డబ్బు అంతా మా బాంకులో నిలవ చేస్తుంటాడు. ఇంత ఉన్నా అన్నం వండుకోడు. నాలుగు ఇళ్ళు తిరిగి వాళ్ళూ వీళ్ళూ పెట్టింది తిని కాలం గడుపుతుంటాడు.''

''మరి ఇతనికి పిల్లలున్నారా. వాళ్ళెలా వూరుకుం టున్నారు?''

''పిల్లలున్నారు. వాళ్ళుమాత్రం ఏం చెస్తారు? ఈయన పద్ధతి ఈయనది.''

''రంగన్న పిల్లలు ఈ వూర్లోనే ఉంటారా?''

''ఒక్కడుమాత్రం ఈ వూర్లోనే ఉన్నాడు. మరొకడు ఏదో వూర్లో ఉద్యోగంచేసుకుంటున్నాడు.''

''అయితే రంగన్న కొడుకుతోఒక్కసారి మాట్లా డాలి. ఎవరతను?''

''అరే! నీకు తెలియదా?'' అంటూ కమలాకర రావుగారు ఆశ్చర్య పోయారు.

''ఇందులో ఆశ్చర్యపోవటాని కేముంది. రంగన్న కొడుకు ఎవరో నాకు తెలీదు'' అన్నాను.

''నువ్వు ఈ వారం రోజులు నుంచీఎవరి ఇంట్లో అయితే బసచేశావో ఆయనేరంగన్న పెద్ద కొడుకు.''

''ఎవరూ! మునసబుగారి గురించేనా మీరు చెప్పేది?''

అవును. ఈ వూరి మునసబుగారే రంగన్న పెద్ద కుమారుడు.''

నా నోటి నుండి మరో మాట రాలేదు.

ఆ మరునాడు ఉదయం నేను రైలుకోసం స్టేషనులో ఎదురుచూస్తుంటేరంగన్న కనబడ్డాడు.

''రంగన్నా! ఇంత ఆస్తి ఉండికూడా ఇలా పరమ దరిద్రుడిలాగా కాలం గడుపుతున్నావు. సంపాదించి నంతకాలం సంపాదించావు. కనీసం ఈ వయసులో నైనా విశ్రాంతి తీసుకుంటూఇంక సుఖంగా బ్రతక రాదూ'' అన్నాను.

''కూర్చుని తింటే ఎంతకాలం వస్తుంది బాబూ! ఒంట్లో ఓపిక ఉన్నంతకాలం కష్టపడి సంపాదించాలిగానీ, సుఖం మరిగితే జీవితంలో ఇంక మిగిలేదేమీ ఉండదు'' అన్నాడు రంగన్న.

రైలు వచ్చింది. రంగన్న సామాన్లు రైలులో ఎక్కించాడు. అతనికి నే నిచ్చిన రూపాయి నోటు కాదనకుండా తీసుకున్నాడు.

రైలు కదిలింది. ★


## ప్రేమికుడు

**ప్రేమించేవాడు చెప్పినన్ని అబద్ధాలు ఎవరూ చెప్పరు. అయినా ప్రేమని ముందు అబద్ధాలు చెప్పినవాడు జీవిత మంతా అబద్ధాలకే అలవాటు పడిపోతాడు.**

— బల్సార్

వాణిజ్య ప్రకటనలకు
ఆంధ్రప్రభ
ఉత్తమ సాధనం

కిర్లోస్కర్
జెన్‌సెట్‌లు
మీ విద్యుచ్ఛక్తి సమస్యలకు
పరిష్కారం




- 2.5 నుండి 62.5 కెవిఎ
- ఎక్కువ కెవిఎ అవసరాలకు ఒక్క సారే 2 జెన్‌సెట్‌లను నడిపించడం లాభదాయకం.
- ఎఎమ్ఎఫ్ (AMF) తరహావి కూడా దొరుకుతాయి.
- ఎక్కువలో ఎక్కువ ఫ్యూయల్ ఖర్చులో పొదుపు
- త్వరితమైన డెలివరీ
- నిపుణతతో కూడిన సలహా సంపత్తి మరియు అమ్మకాల తర్వాత సత్వరమైన సేవా సౌకర్యం.

Kirloskar

కోయల్ సేల్స్ & సర్వీస్

(కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్‌వారి విభాగము)
111, సరోజినిదేవి రోడ్ 1వ ఫ్లోర్, చంద్రలోక్
సికింద్రాబాద్-500 003.
ప్రాంతీయ ఆఫీసులు: ఢిల్లీ, ఘజియాబాద్, పుణె.

ఇంకా వివరాలకోసం ఈ కూపన్ పంపండి.
కంపెనీ పేరు : ________
అడ్రసు : ________
APW